క్లుప్తంగా

రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులు వేగవంతం చేయాలి



పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పాయల్ శంకర్

ఆదిలాబాద్: జిల్లా కేంద్రంలో నిర్మిస్తున్న రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులను వేగవంతం చేయాలని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. పట్టణంలోని స్పిన్నింగ్ మిల్ వద్ద కొనసాగుతున్న బ్రిడ్జి నిర్మాణ పనులను మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బ్రిడ్జి నిర్మాణం పూర్తి కాకపోవడంతో పట్టణ ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. భూసేకరణ పూర్తిచేసి గడువులోగా పనులు పూర్తి చేయాలన్నారు. బీజేపీ జిల్లా నాయకులు జోగురవి, అశోక్ రెడ్డి తదితరులు ఉన్నారు.

టీడబ్ల్యూఆర్‌జేసీ తనిఖీ



విద్యార్థులకు భోజనం వడ్డిస్తున్న మండల ప్రత్యేక అధికారి రవీందర్

నేరడిగొండ: విద్యార్థినులకు నాణ్యమైన భోజనం అందించాలని మండల ప్రత్యేక అధికారి రవీందర్ అన్నారు. మండలంలోని బుగ్గారం గ్రామంలో టీడబ్ల్యూఆర్‌జేసీని మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థినులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. అంతకుముందు మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా.. లేదా అనే విషయాన్ని వారిని అడిగి తెలుసుకున్నారు. ప్రిన్సిపాల్ కృష్ణవేణి, సిబ్బంది తదితరులు ఉన్నారు.

హరీశ్‌రావును కలిసిన జోగు రామన్న



ఆదిలాబాద్‌టౌన్: బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న మంగళవారం హైదరాబాద్‌లో మాజీమంత్రి హరీశ్‌రావును మర్యాదపూర్వకంగా కలిశారు. పలు విషయాలపై చర్చించారు. ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత ఉందని, రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నాయకులు సతీశ్, విఠల్ తదితరులు ఉన్నారు.

లక్ష్మీనారాయణ స్వామి హుండీ లెక్కింపు



లెక్కిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

ఆదిలాబాద్‌టౌన్(జైనథ్): జైనథ్ మండల కేంద్రంలోని లక్ష్మీనారాయణస్వామి బ్రహ్మోత్సవాలు, జాతర ఉత్సవాల సందర్భంగా స్వామివారికి భక్తులు సమర్పించిన కానుకల హుండీ లెక్కింపును మంగళవారం చేపట్టారు. దేవాదాయ ధర్మదాయ శాఖ ఆదిలాబాద్ డివిజనల్ ఇన్‌స్పెక్టర్ రంగు రవికిషన్ పర్యవేక్షించారు. ఆలయ ఈవో వామన్‌రావు, కమిటీ చైర్మన్ రుకేశ్‌రెడ్డి, సభ్యులు అశోక్, రమేశ్, లసుంబాయి, అర్చకులు పాల్గొన్నారు. మూడు హుండీల్లో కలిపి మొత్తం రూ.3,052,14 నగదు రూపంలో వచ్చినట్లు వివరించారు.

సీపీఎం జిల్లా కార్యవర్గం

ఎదులాపురం: జిల్లా కేంద్రంలో ఇటీవల నిర్వహించిన సీపీఎం జిల్లా 13వ మహాసభల్లో జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా కార్యదర్శిగా మల్లేశ్, కార్యదర్శి వర్గ సభ్యులుగా లంక రాఘవులు, తొడసం భీంరావు, పూసం సచిన్, అన్నమొల్ల కిరణ్, మరో పది మందిని సభ్యులుగా ఎన్నుకున్నారు.

వన్యప్రాణుల సంరక్షణ అందరి బాధ్యత

నేరడిగొండ: వన్యప్రాణుల సంరక్షణ అందరి బాధ్యత అని ఎఫ్ఆర్వో గణేశ్ అన్నారు. మంగళవారం మండలంలోని రోల్‌మామడ, గుత్పాల, బుగ్గారం, పట్‌పట్‌తాండ, మాట్‌లొద్ది గ్రామాల్లో పులి వచ్చిందని వదంతులు వ్యాపించడంతో అదంతా వట్టిదేనని స్పష్టం చేశారు. కిష్టాపూర్ గ్రామంలో గ్రామస్తులకు అటవీ అధికారులు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అధికారులు భీంజీనాయక్, ధన్‌సింగ్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా దివ్యాంగుల దినోత్సవం



దివ్యాంగ విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేస్తున్న ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా

ఉట్నూర్‌రూరల్: జిల్లాలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఉట్నూర్ కేబీ ప్రాంగణంలోని వికాసం ప్రత్యేక పాఠశాలలో జరిగిన కార్యక్రమానికి ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దివ్యాంగ విద్యార్థులకు ప్రభుత్వం తరఫున అన్ని విధాలుగా సహాయ సహకారం ఉంటాయన్నారు. అనంతరం జిల్లా స్థాయిలో ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు. అంతకు ముందు కేక్‌కట్ చేశారు. ఉట్నూర్ సబ్ కలెక్టర్ యువరాజ్, డీడీ వసంత్‌రావు, ఏసీఎంవో జగన్, ఏటీడీవో క్రాంతి, ప్రిన్సిపాల్ వికాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

- మండల కేంద్రంలోని భవిత విలీన విద్యావనరుల కేంద్రంలో జరిగిన వేడుకల్లో హెచ్‌ఎం రాథోడ్ కైలాస్, ప్రత్యేక ఉపాధ్యాయులు బండారి శ్రీనివాస్, సౌజన్య, ఐఈఆర్పీ రమేశ్, ఐఈఆర్పీ ఆత్రం అర్జున్ సిబ్బంది పాల్గొన్నారు.

ఇంద్రవెల్లి: మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల-2లో జరిగిన వేడుకల్లో తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్, ఎంఈవో మానుకుమార్, స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎం రాంమోహన్, ఉపాధ్యాయులు అనిల్ రాథోడ్, శారద పాల్గొన్నారు.

తాంసి: బండల్‌నాగాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలోని భవిత విద్యా వనరుల కేంద్రంలో పిల్లలకు వివిధ పోటీలు నిర్వహించారు. ఇందులో ప్రతిభ కనబర్చినవారికి ఎంఈవో శ్రీకాంత్ బహుమతులు అందజేశారు. ఐఈఆర్పీలు భోజన్న యాదవ్, స్వామి, గ్రామపెద్ద కిష్టారెడ్డి, ఉపాధ్యాయులు ఉన్నారు.



ఇంద్రవెల్లి: పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

బజార్‌హత్నూర్: ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ప్రభుత్వం, విద్యాశాఖ అందిస్తున్న ప్రోత్సకాలను సద్వినియోగం చేయించి వారిలో ఆత్మవిశ్వాసం పెంచాలని ఎంఈవో కిషన్‌గుప్తా తెలిపారు. మండల కేంద్రంలోని ఐఈఆర్‌పీ కేంద్రంలో ప్రత్యేక అవసరాలుగల పిల్లలకు ఆట పాటలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు. హెచ్‌ఎం జె.భూమన్న, ఐఈఆర్పీ మహేందర్, శ్రీనివాస్, అబ్బుత్, శరత్ పాల్గొన్నారు.

ఇచ్చోడ: మండల కేంద్రంలోని జెడ్పీ పాఠశాల ఆవరణలో జరిగిన వేడుకల్లో ఎంఈవో బిక్కు, దివ్యాంగుల తల్లితండ్రులు, ఇన్‌చార్జి హెచ్‌ఎం రమణారెడ్డి, స్పెషల్ ఎడ్యుకేటర్స్ సురేశ్, పుష్పలత, నరేశ్ పాల్గొన్నారు.

జాతీయ పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు సన్మానం



క్రీడాకారులను అభినందిస్తున్న ఐటీడీఏ పీవో

ఉట్నూర్‌రూరల్: జాతీయస్థాయి ఖోఖో, హాకీ పోటీలకు ఎంపికైన ఉట్నూర్ గిరిజన క్రీడా పాఠశాల విద్యార్థులను మంగళవారం ఐటీడీఏ కార్యాలయంలో పీవో ఖుష్బూ గుప్తా సన్మానించారు. హుజూరాబాద్‌లో ఇటీవల నిర్వహించిన రాష్ట్రస్థాయి 14 ఏళ్ల విభాగంలో హాకీ పోటీల్లో ప్రతిభ కనబర్చిన బి.కిరణ్, ఎం.వెంకటేశ్వర్, ప్రసాద్, అజయ్‌కుమార్ మధ్యప్రదేశ్‌లో జరిగే జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వికారాబాద్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి ఎస్జీఎఫ్ 17 ఏళ్ల విభాగంలో బాలుర ఖోఖో పోటీల్లో సత్తాచాటిన నరేశ్, నవీన్, గణేశ్, హైదరాబాద్‌లో రాష్ట్ర స్థాయి ఎస్జీఎఫ్ 14 ఏళ్ల విభాగంలో ఖోఖో పోటీల్లో జిల్లాకు ట్రోఫీ సాధించడంలో కీలకంగా వ్యవహరించిన సురేందర్, శంకర్, యాదవ్‌ను సత్కరించారు. డీడీలు వసంత్‌రావు, రమాదేవి, అంబాజీ, జిల్లా గిరిజన క్రీడల అధికారి పార్థసారథి, ఏసీఎంవోలు జగన, ఉద్ధవ్, శివాజీ, ఏటీడీవోలు క్రాంతి, అమిత, హెచ్‌ఎం ఉత్తం, పీడీ హేమంత్, కోచ్‌లు ఆనంద్, శివకృష్ణ, శేఖర్ ఉన్నారు.

భోజన తయారీలో జాగ్రత్తలు పాటించాలి

ఆదిలాబాద్‌టౌన్: వసతిగృహాల్లో భోజనం వండే సమయంలో వార్డెన్లు, వంట నిర్వాహకులు జాగ్రత్తలు పాటించాలని జిల్లా దళిత అభివృద్ధి శాఖ అధికారి బి.సునిత అన్నారు. జిల్లా వైద్యారోగ్య శాఖ సమావేశ మందిరంలో మంగళవారం వార్డెన్లు, వంట నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పలు వసతిగృహాలు, పాఠశాలల్లో ఫుడ్‌పాయిజన్ కారణంగా విద్యార్థులు అవస్థలు పడుతున్నారని, వీటిని నివారించేందుకు కలెక్టర్ ఆదేశాల మేరకు అవగాహన కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ తారాసింగ్ నాయక్ ఉన్నారు.

యువతి అదృశ్యం

ఆదిలాబాద్‌టౌన్: పట్టణంలోని మహాలక్ష్మివాడకు చెందిన యువతి వైష్ణవి అదృశ్యమైనట్లు టూటౌన్ హెడ్‌కానిస్టేబుల్ మదన్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. యువతి పట్టణంలోని గాంధీ చౌక్‌లో గల ఓ షాప్‌లో పనిచేస్తోంది. ప్రతిరోజు లాగా సోమవారం బయల్దేరి వెళ్లిన ఆమె రాత్రి వరకు తిరిగి ఇంటికి రాలేదు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్‌కానిస్టేబుల్ తెలిపారు.

ఘనంగా శ్రీకాంతాచారి వర్ధంతి



నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

కైలాస్‌నగర్: తెలంగాణ అమరవీరుడు శ్రీకాంతాచారి ఆత్మబలిదానం తెలంగాణా ఉద్యమంలో కీలక మలుపని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గిమ్మ సంతోష్ అన్నారు. శ్రీకాంతాచారి 15వ వర్ధంతి సందర్భంగా మంగళవారం పార్టీ శ్రేణులతో కలిసి స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఎదుట గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కౌన్సిలర్లు కలాల శ్రీనివాస్, సందా నర్సింగ్, శ్రీలేఖ ఆదివాసీ, బూర్ల శంకరయ్య,దాసరి ఆశన్న, నరిగి ఆశన్న, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

బోథ్: మండల కేంద్రంలో శ్రీకాంతాచారి వర్ధంతిని విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు, గ్రామస్తులు మంగళవారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పట్టణ అధ్యక్షులు రంగు రాజు, ఉపాధ్యక్షుడు మేడిచెల్మ ప్రవీణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి ప్రసాద్, రూపేష్, సంతోష్, నరేందర్, సుధాకర్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

భోజనంలో నాణ్యత పాటించాలి

- అడిషనల్ కలెక్టర్ శ్యామలా దేవి



సిబ్బందితో మాట్లాడుతున్న శ్యామలాదేవి



మాట్లాడుతున్న ఎంఈఓ సోమయ్య

తాంసి: ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనంలో నాణ్యతను పరిశీలించాలని అడిషనల్ కలెక్టర్ శ్యామలాదేవి పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని డైట్ కళాశాల భవనంలో కొనసాగుతున్న భీంపూర్ కేజీబీవీ పాఠశాలను మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా భోజనం, వంట గదిలో శుభ్రతను పరిశీలించారు. అనంతరం స్టాక్ రిజిస్టర్, నిల్వ ఉన్న బియ్యం, కూరగాయలు పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం విద్యార్థుల హాజరుశాతం, వసతులు అడిగి తెలుసుకున్నారు. కేజీబీవీ ప్రత్యేకాధికారి రజిని, సిబ్బంది ఉన్నారు.

ఆదిలాబాద్‌టౌన్: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఆదిలాబాద్‌అర్బన్ ఎంఈవో సోమయ్య, ఆదిలాబాద్‌రూరల్ నోడల్ అధికారి నర్సయ్య అన్నారు. మంగళవారం ప్రభుత్వ డైట్ కళాశాలలో మధ్యాహ్న భోజన నిర్వాహకులు, పాఠశాలల హెచ్‌ఎంలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భోజనం వండే ముందు బియ్యం శుభ్రంగా కడగాలని, కూరగాయలు కోసే ముందు వాటిని శుభ్రం చేయాలని సూచించారు. పాఠశాలల్లో ఫుడ్‌సేఫ్టీ కమిటీలను నియమించాలన్నారు. హెచ్‌ఎంతోపాటు ఇద్దరు టీచర్లు, విద్యార్థులను కమిటీలో చేర్చాలని పేర్కొన్నారు. భోజనం పెట్టే సమయంలో ఉపాధ్యాయులు అందుబాటులో ఉండి పర్యవేక్షించాలని సూచించారు. సమావేశంలో హెచ్‌ఎం లచ్చిరాం తదితరులు పాల్గొన్నారు.

నార్నూర్: మధ్యాహ్న భోజన సరుకుల్లో నాణ్యత పాటించాలని ఎంఈవో అనిత అన్నారు. స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో మండలానికి చెందిన మధ్యాహ్న భోజన కార్మికులతో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. మధ్యాహ్న భోజనంలో నాణ్యత పాటించడంలో నిర్లక్ష్యం వహిస్తే ఏజెన్సీ తొలగిస్తామన్నారు. సీఆర్పీలు వినోద్, దేవిదాస్ తదితరులు ఉన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎంఈవో పవార్ అనితకు సంఘం రాష్ట్ర సభ్యుడు జాడి నాందేవ్ మంగళవారం వినతిపత్రం అందజేశారు. కార్మికులు మున్నాభాయి, సునీత, జైతూ బాయి, దేవరావు, పిరాజి, దేవిదాస్ ఉన్నారు.

కార్మికులకు ఒకరోజు శిక్షణ తరగతులు

ఇచ్చోడ: ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎంఈవో బిక్కు అన్నారు. ఎమ్మార్సీ కార్యాలయంలో మధ్యాహ్న భోజన కార్మికులతో మంగళవారం ఒక్కరోజు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ పాఠశాలల పరిసరాలు, వంట పాత్రలు శుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. సమావేశంలో ఎంపీడీవో లక్ష్మణ్, సిబ్బంది పాల్గొన్నారు.

మోడల్ హౌస్ నిర్మాణ స్థలం పరిశీలన

తలమడుగు/తాంసి: తలమడుగు మండల కేంద్రంలో డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణ నమూనా కోసం మోడల్ హౌస్ నిర్మించేందుకు మంగళవారం జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి బసవేశ్వరరావు స్థలాన్ని పరిశీలించారు. ఎంపీడీవో చంద్రశేఖర్, ఆర్ఐ రోహిదాస్, హౌసింగ్ ఏఈ నసీర్ గ్రామస్తులు, రైతుల ఉన్నారు. కాగా, తాంసి తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో ఉన్న ఖాళీ స్థలాన్ని బసవేశ్వరరావు అధికారులతో కలిసి పరిశీలించారు. డీఈ రెడ్డి శంకర్, ఎంపీడీవో మోహన్ రెడ్డి,డిప్యూటీ తహసీల్దార్ జాదవ్ గణేశ్, ఏఈ నజీర్ తదితరులు ఉన్నారు.

సంక్షిప్త వార్తలు

ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలి

ఆదిలాబాద్‌టౌన్(జైనథ్): విద్యార్థులు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలని జైనథ్ మెడికల్ ఆఫీసర్ నయనత అన్నారు. ఆరోగ్య పాఠశాల కార్యక్రమంలో భాగంగా మంగళవారం జైనథ్ మండలంలోని అడ జెడ్పీఎస్ఎస్ పాఠశాల విద్యార్థులకు న్యూట్రీషియన్, వ్యక్తిగత పరిశుభ్రత, సీజనల్ వ్యాధులు, యాంటీడ్రగ్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

స్వెటర్లు పంపిణీ

బోథ్: సొనాల గ్రామంలో కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడె గజేందర్ మంగళవారం పారిశుద్ధ్య కార్మికులకు స్వెటర్లు పంపిణీ చేశారు. చలి తీవ్రత నేపథ్యంలో వీటిని అందించినట్లు తెలిపారు. అనంతరం గ్రామానికి చెందిన కోస్మెట్టి దేవిదాస్, పార్డి బి గ్రామానికి చెందిన దేవ్‌రావ్, దేవుల్ నాయక్‌తండాలో ఆడె వినోద్ కుటుంబాలను పరామర్శించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ చట్ల ఉమేశ్ ఉన్నారు.

పేదలకు దుప్పట్ల పంపిణీ

ఆదిలాబాద్‌రూరల్: జిల్లాలో చలి తీవ్రత ఎక్కువగా ఉండడంతో షిర్డి సాయి సేవ సొసైటీ సభ్యులు తిప్పా, సాలెగూడ, బోరింగ్‌గూడ గ్రామాల్లో మంగళవారం దుప్పట్లు, చీరలు, తదితర వస్తువులను పంపిణీ చేశారు. సొసైటీ మేనేజర్ పస్పుల రాజు, న్యాయవాది శ్రావణ్ నాయక్ ఉన్నారు.

రెండు రోజుల్లో ఆన్‌లైన్ పూర్తి చేయాలి

బోథ్: మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లతో ఎంపీడీవో రమేశ్ మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. సమగ్ర ఇంటింటా సర్వే ఫారాలను రెండు రోజుల్లో ఆన్లైన్ పూర్తి చేయాలన్నారు. ఎంపీవో జీవన్‌రెడ్డి, ఏపీవో జగ్దేరావు ఉన్నారు.

ధర్నాకు తరలిన నాయీబ్రాహ్మణులు

నేరడిగొండ: హైదరాబాద్‌లో మంగళవారం నాయి బ్రాహ్మణుల ధర్నా కార్యక్రమానికి మండల నాయీ బ్రాహ్మణులు తరలివెళ్లారు.

ప్రజా దర్బార్ విజయవంతం చేయండి

బోథ్: హైదరాబాద్‌లో బుధవారం నిర్వహించే కౌలు రైతుల ప్రజా దర్బార్‌ను విజయవంతం చేయాలని రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షులు బొర్రన్న కోరారు. కనుగుట్టలో మంగళవారం కౌలు రైతులతో కలిసి మాట్లాడారు. భీమ రాజు, శంకర్, గణేష్, రామకృష్ణ, శంకర్ ఉన్నారు.

మోటారు క్యాబ్ బంద్ విజయవంతం చేయండి

ఎదులాపురం: ఈనెల 7న నిర్వహించే ఆటో, మోటారు క్యాబ్ బంద్‌ను విజయవంతం చేయాలని టీయూసీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి జగన్‌సింగ్ కోరారు. జిల్లా కేంద్రంలోని కుమురం భీం భవనంలో మంగళవారం తెలంగాణ ప్రొగ్రెసీవ్ ఆటో, మోటారు వర్కర్స్ యూనియన్ (టీయూసీఐ అనుబంధం) జిల్లా సమావేశంలో పాల్గొన్నారు. ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఆటో, మోటారు క్యాబ్ కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు.

విద్యార్థులకు బహుమతులు ప్రదానం

బోథ్: సొనాల జెడ్పీ సెకండరీ పాఠశాలలో ఇటీవల నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడె గజేందర్ మంగళవారం బహుమతులు ప్రదానం చేశారు. మార్కెట్ కమిటీ చైర్మన్ గంగారెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ ఉమేష్, మాజీ ఎంపీటీసీ మహేందర్, గ్రామ అధ్యక్షుడు అనిల్, జిల్లా అధికార ప్రతినిధి చంటి, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ రమేశ్, షేక్ పాల్గొన్నారు.

రుణమాఫీ వర్తింపజేయాలి

నేరడిగొండ: పీఏసీఎస్‌లో మాఫీ కాని రుణాలు వర్తింపజేయాలని కుమారి గ్రామస్తులు మంగళవారం హైదరాబాద్‌లో రిజిస్టర్ ఆఫీసర్ శ్రీనివాసరావును కలిసి వినతిపత్రం అందజేశారు. సీవోలు, ఆడిటర్లు పాల్గొన్నారు.

స్కౌట్ యూనిట్లు ఏర్పాటు చేయాలి

ఆదిలాబాద్: జిల్లాలోని పాఠశాలల్లో స్కౌట్ అండ్ గైడ్స్ యూనిట్లు ఏర్పాటు చేయాలని ఆదిలాబాద్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు రత్నాకర్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని పలు పాఠశాలల్లో మంగళవారం స్కౌట్స్ అండ్ గైడ్స్ రిజిస్ట్రేషన్ల ప్రక్రియలో ఆయన పాల్గొని మాట్లాడారు. 2024-25 సంవత్సరానికి కొత్త యూనిట్ల నమోదు, పాత యూనిట్ల రెన్యువల్ చేపట్టడంలో భాగంగా గత రెండు రోజులుగా రిజిస్ట్రేషన్ల ప్రక్రియ చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఆయన వెంట భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా కార్యదర్శి ఎన్. స్వామి ఉన్నారు.

ఒక టిప్పర్, రెండు ట్రాక్టర్లు పట్టివేత

బేల: మండలకేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తాలో సోమవారం అర్ధరాత్రి అనుమతి లేకుండా ఇసుక తరలిస్తున్న ఒక టిప్పర్, రెండు ట్రాక్టర్‌లను పట్టుకున్నట్లు ఎస్సై దివ్యభారతి పేర్కొన్నారు. 8 మంది కానిస్టేబుళ్ల పెట్రోలింగ్ చేస్తుండగా పట్టుకున్నామని పేర్కొన్నారు. కాంఘర్‌పూర్ రెవెన్యూ శివారులోని పెన్‌గంగ నుంచి బేల మార్గంలో మహారాష్ట్ర వైపు అక్రమంగా తరలిస్తున్న ఇసుక వాహనాలను స్టేషన్‌కు తరలించామన్నారు. ఏఎస్సై జీవన్, కానిస్టేబుళ్లు ఉన్నారు.

'వివేక్‌ను విమర్శిస్తే ఊరుకోం'

ఎదులాపురం: చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామిని విమర్శించే స్థాయి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణకు లేదని మాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కొప్పుల రమేశ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామిపై మందకృష్ణ విమర్శిస్తే ఊరుకోబోమన్నారు. నాయకులు రాఘవేంద్ర, మెట్టు ప్రహ్లాద్, శంకర్, అశోక్, లక్ష్మణ్, సుధీర్, అర్జున్, స్వామి, భగవాన్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్వీ బడిబాట

ఆదిలాబాద్‌రూరల్: బీఆర్ఎస్వీ బడి బాటలో భాగంగా మంగళవారం జిల్లా కేంద్రంతోపాటు మండలంలోని పలు గురుకుల, వసతి గృహాలను సందర్శన కార్యక్రమం చేపట్టారు. బీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి ఫరేజ్, నాయకులను
గురుకుల, వసతి గృహాల గేటు వద్దనే పోలీసులు అడ్డుకున్నారు. విద్యార్థులకు ప్రభుత్వం వసతులు కల్పించడంలో విఫలమైందని ఫరేజ్ ఆరోపించారు. జిల్లా కోఆర్డినేటర్ శివకుమార్, నాయకులు ప్రశాంత్, సాజిదొద్దీన్, సలీం, వసంత్, రాజేష్, షోయబ్, మోసిన్, కళ్యాణ్ పాల్గొన్నారు.

పద్మశాలి మహిళా సంఘం కార్యవర్గం

ఆదిలాబాద్‌రూరల్: జిల్లా కేంద్రంలో పట్టణ పద్మశాలి మహిళా నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షురాలుగా తన్నీరు నవత, గౌరవ అధ్యక్షురాలుగా శంకరమ్మ, ప్రధాన కార్యదర్శిగా ఆసం రమాదేవి, కోశాధికారిగా ఎనుగందుల రాజమణి, ఉపాధ్యక్షులుగా శారద, గంగామణి, కవిత, జ్యోతి, పార్వతి, కార్యదర్శులుగా ప్రమీలా, అనుసూయ, లత, సత్యవతి, లక్ష్మి, సహాయ కార్యదర్శులుగా స్వప్న, సుహాసిని, మౌనిక, పద్మ, బండారి లక్ష్మి ఎన్నికయ్యారు. సంఘం నాయకులు బేత రమేశ్, బొమ్మకంటి రమేశ్, విలాస్, సత్యనారాయణ, జిట్ట రమేశ్, కామని విఠల్, శంకరయ్య, మోర ఆశన్న పాల్గొన్నారు.

ఎస్సైని కలిసిన కాంగ్రెస్ నాయకులు

బేల: బేల ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన దివ్య భారతిని మంగళవారం మండల కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. మాజీ జెడ్పీటీసీ నాక్లే రాందాస్, పార్టీ మండల అధ్యక్షుడు ఫైజుల్లాఖాన్, నాయకులు ఉన్నారు.

ఎట్టకేలకు బోర్డు ఏర్పాటు



కైలాస్‌నగర్: ఆదిలాబాద్ మున్సిపల్ నూతన కార్యాలయ భవనానికి ఎట్టకేలకు అధికారులు బోర్డును ఏర్పాటు చేశారు. కార్యాలయ ప్రారంభోత్సవం జరిగి ఏడాది గడువగా, అందులో సుమారు గత ఎనిమిది నెలలుగా కార్యకలాపాలు కొనసాగుతున్నాయి. ఇప్పటి వరకు కార్యాలయానికి బోర్డు ఏర్పాటు చేయలేదు. ఈ విషయాన్ని ప్రస్తావిస్తు ×సాక్షి×లో కథనం ప్రచురితమైంది. తాజాగా ప్రజాపాలన విజయోత్సవాల నేపథ్యంలో అధికారులు ఎట్టకేలకు స్పందించి తెలుగు, ఇంగ్లిష్, ఉర్దూ భాషాల్లో బోర్డు ఏర్పాటు చేయించారు.

బీఆర్ఎస్ సంబరాలు



సంబరాల్లో బీఆర్ఎస్ నాయకులు

నేరడిగొండ: బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఎమ్మెల్యేగా ఏడాది పూర్తి కావడంతో కొర్టికల్(బి) గ్రామస్తులు సంబరాలు నిర్వహించారు. మంగళవారం కేక్ కట్ చేసి బాణసంచాలు పేల్చారు. అనిల్ జాదవ్ కృషితోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్ తెలిపారు. పీఏసీఎస్ మాజీ చైర్మన్ నానక్‌సింగ్, బీఆర్ఎస్ మండల కన్వీనర్ శివారెడ్డి, నాయకులు ప్రతాప్ సింగ్, మేర్‌సింగ్, విజయ్, శ్రీనివాస్, గులాబ్‌సింగ్ పాల్గొన్నారు.

గ్రామీణ క్రీడలను ప్రోత్సహించేందుకు సీఎం కప్ పోటీలు



నార్నూర్: మాట్లాడుతున్న మండల ప్రత్యేకాధికారి గంగాధర్

నార్నూర్: గ్రామీణ క్రీడలను ప్రోత్సహించడానికే సీఎం కప్ పోటీలు నిర్వహించనున్నట్లు మండల ప్రత్యేక అధికారి గంగాధర్ తెలిపారు. ఎంపీడీవో కార్యాలయంలో మండల అధికారులు, పాఠశాలల పీడీలు, పీఈటీలతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కప్ పోటీలను మండల స్థాయిలో విజయవంతానికి ప్రణాళికతో ముందుకెళ్లాలన్నారు. పంచాయతీ స్థాయిలో ఈనెల 7 నుంచి 8వరకు, మండల స్థాయిలో 10 నుంచి 12 వరకు, జిల్లా స్థాయిలో 16 నుంచి 21 వరకు, రాష్ట్రస్థాయిలో 27 నుంచి జనవరి 2 వరకు క్రీడాపోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సమావేశంలో తహసీల్దార్ రాజలింగు, ఎంఈవో పవర్ అనిత, ఎంపీడీవో జవహర్, ఎంపీవో స్వప్నశీల, పీడీ విశ్వనాథ్ పాల్గొన్నారు.

ఇచ్చోడ: మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో సీఎం కప్ మండలస్థాయి క్రీడాపోటీలు ఈనెల 10, 11, 12వ తేదీల్లో నిర్వహించనున్నట్లు ఎంపీడీవో లక్ష్మణ్ తెలిపారు. మంగళవారం తన కార్యాలయంలో ఆయన మాట్లాడారు. మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఈనెల 7, 8వ తేదీల్లో గ్రామీణస్థాయి క్రీడాపోటీలు నిర్వహించాలన్నారు. ఇందులో గెలుపొందిన క్రీడాకారులను మండలస్థాయి పోటీల్లో పాల్గొనేలా ఈనెల 9లోగా పంచాయతీ కార్యదర్శుల ద్వారా పీడీకి జాబితా అందించాలని కోరారు.

కుష్ఠు గుర్తింపు సర్వేకు సహకరించాలి

నేరడిగొండ: కుష్ఠు వ్యాధి గుర్తింపు సర్వేకు ప్రజలు సహకరించాలని పీహెచ్‌సీ హెచ్ఈఓ పవార్ రవీందర్, హెల్త్ సూపర్‌వైజర్ సంతోష్ కోరారు. మండలంలోని కుప్టి గ్రామంలో మంగళవారం కుష్ఠు వ్యాధిపై సర్వే నిర్వహించారు. వైద్యశాఖ ఆధ్వర్యంలో అన్ని గ్రామాల్లో ఈ సర్వే చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామాల్లో ఎవరైన జ్వరాల బారిన పడితే మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. పల్లెల్లో ప్రతిరోజు ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పర్యటిస్తారని తెలిపారు. ఆశ కార్యకర్త గంగామణి తదితరులు ఉన్నారు.

నార్నూర్: కుష్ఠు వ్యాధిని ప్రాథమిక దశలో గుర్తించి చికిత్స అందిస్తే నయం అవుతుందని హెల్త్ సూపర్‌వైజర్ చౌహాన్ చరణ్‌దాస్ అన్నారు. మండల కేంద్రంలోని అంబేద్కర్‌నగర్ కాలనీలోని ఆరోగ్య ఉప కేంద్రంలో ఆయన మంగళవారం కుష్ఠువ్యాధిగ్రస్తులతో మాట్లాడారు. ఈనెల 2 నుంచి 15వ తేదీ వరకు నిర్వహించనున్న సర్వేలో ఆశకార్యకర్తలు తమ పరిధిలో అనుమానిత కేసులను గుర్తించాలన్నారు. ఏఎన్ఎంలు జంగుబాయి, దుర్గే లక్ష్మీబాయి, వార్డుప్రజలు పాల్గొన్నారు.

ఆదివాసీ హక్కుల దినోత్సవం ఘనంగా నిర్వహించాలి

ఇంద్రవెల్లి: డిసెంబర్ 9న నిర్వహించే ఆదివాసీ హక్కుల ఉద్యమ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిద్దామని ఆదివాసీ నాయకులు అన్నారు. మండలకేంద్రంలో తుడుందెబ్బ ఆధ్వర్యంలో మంగళవారం ఉమ్మడి జిల్లా 9 తెగల ఆదివాసీల నాయకులతోపాటు రాయిసెంటర్ సార్‌మేడిలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఆదివాసీల న్యాయమైన డిమాండ్ల సాధనకు 9 తెగల సంఘాలతో పోరాటం చేస్తామన్నారు. జిల్లా సార్‌మేడి మెస్రం దుర్గు, తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు బుర్స పోచ్చయ్య, రాష్ట్ర కన్వీనర్ గోడం గణేశ్, సార్‌మేడిలు మెస్రం వెంకట్‌రావ్, మెస్రం చిన్ను, తుడుందెబ్బ జిల్లా అధ్యక్షులు పెందుర్ బాదిరావ్, నాయకులు పాల్గొన్నారు.